క్లుప్తంగా

పౌష్టికాహారంపై అవగాహన



పెర్కిట్(ఆర్మూర్): ఆర్మూర్ మండలం చేపూర్ అంగన్‌వాడీ కేంద్రంలో శనివారం పౌష్టికాహారంపై అవగాహన కల్పించారు. ఈసందర్భంగా పీప్రి సెక్టార్ సూపర్‌వైజర్ వెంకటరమణమ్మ మాట్లాడుతూ.. గర్భిణులు, బాలింతలు, మూడు సంవత్సరాలలోపు చిన్నారులు విధిగా పౌష్టికాహారం తీసుకోవాలని సూచించారు. అంగన్‌వాడీ టీచర్లు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదకరంగా స్తంభం



రుద్రూర్: మండలంలోని కొందాపూర్ శివారులోగల పంటపొలాల్లో విద్యుత్ స్తంభం వంగిపోయి ప్రమాదకరంగా మారింది. ఇటీవల రైతుల వినతితో ట్రాన్స్‌కో అధికారులు కొత్త స్తంభం వేసినప్పటికీ తీగలు లాగడంలో నిర్లక్ష్యం చేస్తున్నారు. దీంతో స్తంభం వంగిపోవడంతో ఎప్పుడు పడిపోతుందోమోనని రైతులు ఆందోళన చెందుతున్నారు. ట్రాన్స్‌కో అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని రైతులు కోరుతున్నారు.

ఆర్టీసీ డిపోలో వైద్య శిబిరం



బోధన్: పట్టణంలోని ఆర్టీసీ డిపోలో శనివారం గ్రాండ్ హెల్త్ చాలెంజ్ కార్యక్రమంలో భాగంగా వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరాన్ని ఆర్టీసీ నిజామాబాద్ ఆర్‌ఎం జానీరెడ్డి సందర్శించారు. ఈసందర్భంగా డిపో మేనేజర్ శ్రీనివాస్ మాట్లాడుతూ.. డిపోకు చెందిన ప్రతి ఉద్యోగి, కార్మికులకు ఆరోగ్య వైద్య పరీక్షలు చేయించినట్లు తెలిపారు. మొత్తం 462 మందికి వైద్యులు వైద్య పరీక్షలు చేశారని తెలిపారు.

బాధ్యతల స్వీకరణ



రెంజల్(బోధన్): రెంజల్ ఇన్‌చార్జి తహసీల్దార్‌గా శ్రావణ్‌కుమార్ శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పని చేసిన సయ్యద్ ఖలీం హజ్ యాత్ర కోసం 50 రోజుల పాటు సెలవుపై వెళ్లారు. దీంతో ఆయన స్థానంలో బోధన్ ఆర్‌డీవో కార్యాలయంలో డీటీగా పనిచేస్తున్న శ్రావణ్‌కు రెంజల్ తహసీల్దార్‌గా ఇన్‌చార్జి బాధ్యతలను జిల్లా అధికారులు అప్పగించారు.

పనులను వేగవంతం చేయాలి



రెంజల్(బోధన్): అమ్మ ఆదర్శ పాఠశాలలకు మంజూరైన నిధులతో పనులను వేగవంతం చేయించాలని అధికారులు సూచించారు. మండలంలోని దూపల్లి, కూనేపల్లి, కళ్యాపూర్, బాగేపల్లి, దండిగుట్ట గ్రామాల్లోని అమ్మ ఆదర్శ పాఠశాలలను శనివారం వారు సందర్శించారు. బడులు పునఃప్రారంభం అయ్యే వరకు పనులు పూర్తి చేయాలని వివరించారు. డీఈ రాజయ్య, ఎంపీడీవో శ్రీనివాస్, ఎంఈవో గణేశ్‌రావ్, డీఈఈ మున్నినాయక్, కమిటీల ప్రతినిధులు ఉన్నారు.

విలువలతో కూడిన విద్యనందించాలి



పెర్కిట్(ఆర్మూర్): ఉపాధ్యాయులు విద్యార్థులకు విలువలతో కూడిన విద్యనందించాలని రాష్ట్ర చైల్డ్ వెల్ఫేర్ కమిటీ మాజీ చైర్‌పర్సన్ పుప్పాల శ్యామలదేవి అన్నారు. మామిడిపల్లి తపస్వీ స్వచ్ఛంద సంస్థలో శనివారం ప్రభుత్వ, ప్రైవేటు ఉపాధ్యాయులకు బిహైండ్ ది క్లాస్ రూం అనే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్యామల దేవి మాట్లాడుతూ.. విద్యార్థులకు చదువుతోపాటు వారి హక్కులపై అవగాహన కల్పించాలన్నారు. తపస్వీ చైర్‌పర్సన్ పద్మావతి, అధ్యక్షురాలు సుశీల, సెక్రెటరి దిలీప్‌రెడ్డి, గంగాధర్, కౌన్సిలర్ లిక్కి శంకర్, శ్రీనివాస్, ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు విస్తరణ పూర్తయ్యేనా?

- బాల్కొండ మండలంలో ఆరు నెలలుగా కొనసాగని పనులు
- పట్టించుకోని అధికారులు



రోడ్డుపై ప్రవహిస్తున్న మురికినీరు



బాల్కొండ మండల కేంద్రంలో నిలిచిన రోడ్డు పనులు

బాల్కొండ: బాల్కొండ నుంచి కిసాన్‌నగర్‌లో శివారు వరకు గల రోడ్డు వెడల్పు పనులు ముందుకు సాగడం లేదు. పనుల్లో భాగంగా రోడ్డును తవ్వి, కంకర వేసి వదిలేశారు. దీంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. బాల్కొండ మండల కేంద్రంలో రోడ్డు వెడల్పు పనులు పూర్తయిన తరువాత మండల కేంద్రం నుంచి కిసాన్‌నగర్ శివారు వరకు రోడ్డును వెడల్పు చేసి, సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేయుటకు గత ప్రభుత్వం రూ. 2.40కోట్లను మంజూరు చేసింది. సాధారణ ఎన్నికలకు ముందు పనులకు ఆగామేఘాల మీద పాలకులు శంకుస్థాపనలు చేశారు. పనులు ప్రారంభించి, రోడ్డుకు ఇరువైపులా తవ్వకాలు చేపట్టి కంకర వేసి వదిలేశారు. అయినా అధికారులు పట్టించుకోవడం లేదు. ఆరు నెలలుగా పనులు నిలిచిపోవడంతో కాంట్రాక్టర్‌కు ఎలాంటి నోటీసులు ఇవ్వకపోవడంపై ప్రజలు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు.

డ్రెయినేజీని తవ్వేశారు..

రోడ్డు వెడల్పు పనుల్లో భాగంగా రోడ్డు పక్కన ఉన్న డ్రెయినేజీని తవ్వేశారు. దీంతో మురికినీరు రోడ్డుపై ప్రవహిస్తుంది. దీంతో రోడ్డు గుండా వెళ్లే ప్రయాణికులు తీవ్ర అవస్థలు ఎదుర్కొంటున్నారు. అయినా అధికారులు పట్టించుకోవడం లేదు. రోడ్డు పక్కనే మహాత్మా జ్యోతిరావుపూలే పాఠశాల భవనం ఉంది. మురికినీరు పాఠశాల ముందుర నిల్వ ఉండటంతో గతంలో విద్యార్థులు సైతం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి డ్రెయినేజ్ పనులు చేపట్టాలని, రోడ్డు విస్తరణ పనులు త్వరగా పూర్తిచేయాలని ప్రజలు కోరుతున్నారు.

త్వరలోనే చేపడుతాం..

బాల్కొండ మండలంలో రోడ్డు వెడల్పు పనులు, డ్రెయినేజీ పనులను త్వరలోనే ప్రారంభిస్తాం. ఎన్నికల కోడ్ ఉండటంతో పనులు నిలిచిపోయాయి. కోడ్ ముగియగానే పనులను ప్రారంభిస్తాం. పనులు వేగంగా పూర్తి చేయాకుంటే తగిర చర్యలు తీసుకుంటాం.

– వినీత్, ఏఈ, ఆర్‌అండ్‌బీ, బాల్కొండ

జీలుగ విత్తనాల పంపిణీ





మాధవనగర్‌లో జీలుగ విత్తన బస్తాలు పంపిణీ చేస్తున్న అధికారులు.. మోపాల్ మండల కేంద్రంలో..

నిజామాబాద్ రూరల్: మండలంలోని మాధవనగర్, పాల్దా, ముత్తకుంట, గుండారం వ్యవసాయ సహకార సంఘాలలో శనివారం సబ్సిడీపై జీలుగా విత్తనాలు పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఏవో జాదవ్ హీరా మాట్లాడుతూ.. రూరల్ మండల సహకార సంఘాల పరిధిలో ఉన్న సొసైటీ కార్యాలయాల్లో జీలుగా విత్తనాలు అందుబాటులో ఉన్నాయన్నారు. కావాల్సిన రైతులు ఆధార్ కార్డు, పట్టా పాసు పుస్తకం జిరాక్స్ తీసుకువచ్చి మండల విస్తీర్ణ అధికారి వద్ద నమోదు చేసుకొని, తీసుకు వెళ్లాలని తెలిపారు. 60శాతం సబ్సిడీపై 30 కిలోల బస్తా రూ.1116కు అందుబాటులో ఉన్నాయన్నారు, 2.5 ఎకరాలకు ఒక జీలుగు బస్తా మాత్రమే ఇవ్వబడుతుందన్నారు. ఒక రైతుకు గరిష్టంగా 3 బస్తాలు మాత్రమే ఇస్తామన్నారు. మాధవనగర్ చైర్మన్ నాగేశ్వర్‌రావు, సీఈవో వంశీకృష్ణ, ఏఈవో స్వాతి లత, రైతులు తదితులు పాల్గొన్నారు.

మోపాల్: మండల కేంద్రంలోని మోపాల్ ప్రాథమిక సహకార సంఘం ఆధ్వర్యంలో శనివారం జీలుగ విత్తనాలను సొసైటీ చైర్మన్ గ్యానాజీ గంగారెడ్డి పంపిణీ చేశారు. డైరెక్టర్లు తిరుపతి, రాజశేఖర్ రెడ్డి, గంగారాం, సీఈవో సాయి చంద్, రైతులు సాయినాథ్ రెడ్డి, ఉదయ్, చిన్నారెడ్డి, భాస్కర్, భూమారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



సిరికొండ మండల కేంద్రంలో..

సిరికొండ: మండల కేంద్రంలోగల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో రైతులకు రాయితీపై జీలుగ విత్తనాలను శనివారం పంపిణీ చేశారు. మండల వ్యవసాయ శాఖ అధికారి వెంకటేష్, సొసైటీ ప్రతినిధులు పాల్గొన్నారు.

ప్రతిభ పురస్కారాల ప్రదానం

ఆర్మూర్: ఆర్మూర్ డివిజన్ పరిధిలో ఇటీవల పదో తరగతి ఫలితాల్లో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు శనివారం విశ్వకర్మ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రొఫెసర్ జయశంకర్ ప్రతిభ పురస్కారాలతో సన్మానించారు. డివిజన్‌లోని 13 మండలాలకు చెందిన 35 మంది విశ్వకర్మ విద్యార్థులకు పురస్కారాలు అందించారు. ఆర్మూర్‌లో నిర్వహించిన కార్యక్రమానికి నిజామాబాద్ తహసీల్దార్ నాగార్జున, పెర్కిట్ మహిళ ప్రాంగణం అధికారిణి పద్మ, ముప్కాల్ ఎస్సై భాస్కరచారి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. వెవా ఆర్మూర్ డివిజన్ అధ్యక్షుడు గద్దె గంగాధర్, సభ్యులు వేల్పూర్ శ్రీనివాస్, సత్య నారాయణ, ఉప్పల నటరాజ్, రాజారాం, లక్ష్మీ నారాయణ, వెంకటరమణ, నాగరాజు, గంగాధర్, శివాజీ, రవీంద్ర, శంకర్ పాల్గొన్నారు.



పురస్కారాలు పొందిన విద్యార్థులతో విశ్వకర్మ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు

జీవో విడుదల చేయాలి

నిజామాబాద్‌నాగారం: రెడ్డి కార్పొరేషన్ విధివిధానాలు, పాలకవర్గంపై అధికారికంగా జీవో విడుదల చేయాలని రెడ్డి ఐక్య వేదిక స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ నల్లవెల్లి కరుణాకర్‌రెడ్డి కోరారు. ఈమేరకు ఆయన శనివారం ప్రభుత్వ సలహాదారు నరేందర్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి, విన్నవించారు. ఈ విషయమై క్యాబినెట్ సమావేశంలో చర్చించాలని కోరారు. ఐక్యవేదిక స్టేట్ యూత్ జనరల్ సెక్రటరీ క్యాతం శివ ప్రసాద్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నందిపేట బస్‌డిపో కలేనా?

- హామీని నెరవేర్చని పాలకులు
- ఏళ్లుగా ఎదురుచూస్తున్న ప్రజలు



నందిపేటలోని బస్‌డిపో స్థలం

నందిపేట్(ఆర్మూర్): మండల ప్రజలు దశాబ్దాల తరబడి ఎదురు చూస్తున్న నందిపేట బస్‌డిపో ఏర్పాటు కలగానే మిగిలిపోతుంది. ఉమ్మడి నందిపేట మండల ప్రజలు అప్పట్లో డబ్బులు పోగు చేసుకుని నందిపేటలో బస్‌డిపో ఏర్పాటు కోసం ఐదు ఎకరాల స్థలాన్ని కొనుగోలు చేసి ఆర్టీసీ పేరున రిజిస్ట్రేషన్ చేసి అప్పగించారు. అయినా దశాబ్దాలు గడుస్తున్నా పాలకులు ఇప్పటి వరకు బస్‌డిపో ఏర్పాటు చేయడం లేదు. ఇతర అవసరాలకు కూడ ఉపయోగించుకోవడం లేదు. దీంతో ఈ భూమి నిరుపయోగంగా మారింది.

ప్రజావసరాలకు వినియోగిస్తే..

ప్రతిసారి ఎన్నికలు వచ్చినప్పుడు పాలకులు ప్రచారంలో నందిపేటలో బస్‌డిపో ఏర్పాటు చేస్తామని హామీలు ఇచ్చి, ఓట్లు దండుకొని గెలిచిన తర్వాత వదిలేస్తున్నారు. పలు సందర్భాలలో నాయకులు, వివిద శాఖల అధికారులు బస్‌డిపోకు కెటాయించిన స్థలంలో క్రీడా మైదానాన్ని ఏర్పాటు చేస్తామని హామీలు ఇచ్చారు. కానీ దానిని అమలు చేయడంలో అలసత్వాన్ని ప్రదర్శించడంతో ప్రజలు అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు. ఇక్కడ క్రీడా మైదానం నిర్మిస్తే యువకులు ఆటలు ఆడుకోవడానికి, అలాగై రైతులు సీజన్లలో ధాన్యం ఆరబెట్టుకోవడానికి సైతం వినియోగించుకోవచ్చని అనుకున్నారు. ఈ విషయాన్ని సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువెళ్లారు. అయితే ఇది జరిగి సంవత్సరాలు గడుస్తున్నా పనులు పట్టాలెక్కడం లేదు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ప్రచారానికి వచ్చిన నాయకులు సైతం ఈ విషయంపై స్పందించి క్రీడా మైదానం ఏర్పాటు చేస్తామని హామీ ఇస్తూ ప్రచారాలు చేశారు. అసెంబ్లీ ఎన్నికలు ముగిసి ఐదు నెలలు గడుస్తున్న ఈ ప్రక్రియ ముందుకు సాగడం లేదు. గత వారం రోజుల క్రితం జరిగిన లోక్‌సభ ఎన్నికలలో సైతం నాయకులు ప్రచారంగా వాడుకున్నారు. ఇప్పటికైనా పాలకులు స్పందించి బస్‌డిపో స్థలాన్ని ప్రజాఅవసరాల కోసం అందుబాటులోని తీసుకురావాలని ప్రజలు కోరుతున్నారు.

వృథాగా స్థలం..

నందిపేటలో బస్‌డిపో కోసం కేటాయించిన స్థలం ఏళ్ల తరబడి వృథాగా ఉంది. అధికారులు, పాలకులు స్పందించి స్థలాన్ని ప్రజా అవసరాలకు ఉపయోగించాలి. యువకులు, పిల్లలు ఆడుకోవడానికి క్రీడా మైదానాన్ని ఏర్పాటు చేయాలి. రైతుల అవసరాలకు అనుగుణంగా వాడుకలోకి తీసుకురావాలి.

– వాసరి రాంచందర్, నందిపేట

క్రీడా మైదానం ఏర్పాటు చేయాలి..

నందిపేటలో యువకులు, పిల్లలు క్రీడా మైదానం లేక ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వం వెంటనే బస్‌డిపో కోసం కేటాయించిన స్థలంలో క్రీడా మైదానం ఏర్పాటు చేయాలి. దీంతో ఇటు యువకులకు, అటు రైతులకు ఉపయోగకరంగా ఉంటుంది.

– మాన్పూర్ సుధాకర్, నందిపేట

ఆధ్యాత్మికం..

- వైభవంగా వాసవి కన్యకాపరమేశ్వరి మాత జయంతి





రెంజర్ల గ్రామంలో కుంకుమార్చన నిర్వహిస్తున్న మహిళలు.. రుద్రూర్ గ్రామంలో..

రుద్రూర్: రుద్రూర్, కోటగిరి, పోతంగల్ మండల కేంద్రాల్లో శనివారం ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో వాసవి కన్యకా పరమేశ్వరి మాత జయంతిని ఘనంగా నిర్వహించారు. రుద్రూర్‌లోని నగరేశ్వర ఆలయంలో అమ్మవారికి అభిషేకం, సామూహిక కుంకుమార్చన, ప్రత్యేక పూజలను భానుశర్మ, నరేష్ పంతులు నిర్వహించి తీర్థప్రసాదాలు అందించారు. అనంతరం అన్నదానం ఏర్పాటు చేశారు. పోతంగల్‌లోని రాజరాజేశ్వరాలయంలో భక్తులు అమ్మ వారి జీవిత చరిత్ర పారాయణం, కుంకుమార్చన చేశారు. ఊయల సేవ, అన్నదానం నిర్వహించారు. బచ్చు రాము, మాశెట్టి శ్రీనివాస్, పారుపల్లి సంగమేశ్వర్, పారుపల్లి శ్రావణ్ గుప్తా, చిదుర వీరేశం, హన్మంత్ రావ్ జోషి, సుధీర్ త్రిపాఠి, గాయత్రి, అరుంధతి, వసుధ, సంతోషి, మంజుల ఉన్నారు.



పోతంగల్ మండల కేంద్రంలో..

బాల్కొండ: ముప్కాల్ మండలం రెంజర్లలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో కన్యకాపరమేశ్వరి వాసవి మాత జయంతిని శనివారం వైభవంగా నిర్వహించారు. ఈసందర్భంగా మహిళలు కుంకుమార్చన, ప్రత్యేక పూజలను నిర్వహించారు. అనంతరం అన్నదానం నిర్వహించారు.



పడగల్ గ్రామంలో..

వేల్పూర్: మండలంలోని పడగల్ గ్రామంలో ఆర్యవైశ్యసంఘం ఆధ్వర్యంలో వాసవి కన్యకాపరమేశ్వరిమాత జయంతిని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈసందర్భంగా మహిళలు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆర్యవైశ్యసంఘ సభ్యులు పాల్గొన్నారు.

- చౌడేశ్వరి మాత ఆలయ వార్షికోత్సవం

పెర్కిట్(ఆర్మూర్): పెర్కిట్‌లో శనివారం దేవాంగ సంఘం ఆధ్వర్యంలో చౌడేశ్వరి మాత ఆలయ 21 వార్షికోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో యజ్ఞం, అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు.

- 23న లక్ష్మీ నరసింహ స్వామి ఆలయ వార్షికోత్సవం

ఆర్మూర్ మండలం ఇస్సాపల్లి గ్రామంలో ఈ నెల 23న లక్ష్మీ నరసింహ సహిత రాజ రాజేశ్వర స్వామి ఆలయ ప్రథమ వార్షికోత్సవ వేడుకలను నిర్వహించనున్నట్లు విశ్వబ్రాహ్మణ సంఘం సభ్యులు శనివారం తెలిపారు. ఈసందర్భంగా ఆలయంలో గణపతి పూజ, యజ్ఞం అభిషేకాలు, స్వామివారి కల్యాణం, అన్నదానం కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు.

- ఘనంగా ఆలయ వార్షికోత్సవం



బాల్కొండ: బాల్కొండలోని నిమిషాంబ దేవీ ఆలయ వార్షికోత్సవాలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా భక్తులు ఆలయ ప్రాంగణంలో హోమం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ ప్రాంగాణంలో అన్నదానం నిర్వహించారు.

- జైతాపూర్‌లో బోనాల పండుగ



ఎడపల్లి(బోధన్): మండలంలోని జైతాపూర్ గ్రామంలో శనివారం ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా గ్రామస్తులు బోనాలను ఊరేగింపుగా ఆలయానికి తీసుకొచ్చారు. అమ్మవారికి బోనాలను సమర్పించి, ప్రత్యేక పూజలు చేశారు. మొక్కులు చెల్లించుకున్నారు.

- కనులపండువగా శ్రీవారి కల్యాణం



రుద్రూర్: మండలంలోని అక్బర్‌నగర్‌లోగల పద్మావతి-వేంకటేశ్వర స్వామి ఆలయంలో శనివారం శ్రీవారి కల్యాణ మహోత్సవాన్ని కనులపండువగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆలయంలో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అర్చకులు భక్తులకు తీర్థ ప్రసాదాలు అందచేశారు. అన్నదానం ఏర్పాటు చేశారు. శ్రీనివాస్‌శర్మ, విష్ణుశర్మ, రోషిత్‌శర్మ, భక్తులు పాల్గొన్నారు.

- వీరబ్రహ్మేంద్రస్వామి ఆరాధనోత్సవాలు

డిచ్‌పల్లి: మండలంలోని ధర్మారం(బి)లోని వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో శనివా రం బ్రహ్మంగారి ఆరాధన ఉత్సవాన్ని ఘ నంగా నిర్వహించారు. ఈసందర్భంగా స్వా మివారికి ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు, పూజలు నిర్వహించారు. సుహాసినులు కుంకుమార్చనలు నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు. ఆల య ధర్మకర్త రావుల బ్రహ్మానందం, జంపా ని లక్ష్మీనారాయణ, రవిబాబు, నాగేశ్వరరా వు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

- ధర్పల్లి మండలంలో..

ధర్పల్లి: మండలంలోని మైలారం గ్రామంలో విశ్వబ్రాహ్మణ కులస్తుల ఆధ్వర్యంలో శ నివారం పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయ వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఉదయం సుప్రభాత సేవ గణపతి పూజ కార్యక్రమాలను చేపట్టారు. అనంతరం స్వామివారి కల్యాణోత్సవం నిర్వహించారు. భక్తులు హోమం నిర్వహించి ప్రత్యేక పూజలను చేపట్టారు. భక్తులకు అన్నదానం చేపట్టారు. ఆలయ కమిటీ సభ్యులు గణేష్, భూమేష్ ,శేఖర్ సుభాష్, మురళి తదితరులు పాల్గొన్నారు.

- ఘనంగా బోనాల ఊరేగింపు

ఇందల్వాయి: మండలంలోని సిర్నాపల్లి గ్రామంలో పెద్దమ్మ ఆలయ ఉత్సవాల్లో భాగంగా శనివారం ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో బోనాల ఊరేగింపు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బోనాలను ఊరేగించి అమ్మవారికి సమర్పించారు. ప్రత్యేక పూజలు నిర్వహించి, మొక్కులు తీర్చుకున్నారు. ముదిరాజ్ సంఘ పెద్దలు పాల్గొన్నారు.

సీఎంను కలిసిన మాజీ ఎంపీపీ

బాల్కొండ: బాల్కొండ మాజీ ఎంపీపీ, ముప్కాల్ మండలం వేంపల్లి సహకార సంఘం చైర్మన్ జక్క రాజేశ్వర్ శనివారం కాంగ్రెస్‌పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి ముత్యాల సునీల్‌రెడ్డితో కలిసి సీఎం రేవంత్‌రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిశారు. ముప్కాల్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు నిమ్మ మయూర్ తదితరులు ఉన్నారు.



సీఎం రేవంత్‌రెడ్డితో సునీల్‌రెడ్డి, జక్క రాజేశ్వర్

సాదాసీదాగా మోపాల్ మండల సమావేశం

మోపాల్: మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో శనివారం ఎంపీపీ లతా కన్నీరాం అధ్యక్షతన నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశం సాదాసీదాగా ముగిసింది. మండల ప్రజాపరిషత్ సభ్యుల పదవీకాలం ముగుస్తున్న నేపథ్యంలో చివరి సమావేశం ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా ఆయా శాఖల అధికారులు తమ నివేదికలను చదివి వినిపించారు. ముఖ్యంగా ఉపాధి హామీ పథకం కూలీలకు వసతుల కల్పన, కూలి డబ్బులు చెల్లింపులు, తదితర అంశాలపై చర్చించారు. కూలీ రూ.150లోపే వస్తుందని, వసతులు కల్పించడం లేదని సభ్యులు సభ దృష్టికి తెచ్చారు. దీనిపై అధికారులు చర్యలు చేపట్టాలని ఎంపీపీ సూచించారు. ఎంపీటీసీలు బొడ్డు రఘు, రాములు, రమేష్, ఎంపీడీఓ లింగం నాయక్, అధికారులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ

తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేయాలి

ఖలీల్‌వాడి: అకాల వర్షాలకు తడిసిన ధాన్యా న్ని ప్రభుత్వమే మద్దతు ధర ప్రకటించి కొనుగోలు చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి ఏ ర మేష్ బాబు అన్నారు. నగరంలోని పార్టీ కా ర్యాలయంలో శనివారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. అకాల వర్షాల తో పంటను నష్టపోయిన రైతులను ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపైనే ఉందన్నారు. నాయకులు పెద్ది వెంకట్ రాములు, శంకర్ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు